



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
సెప్టెంబరు 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## హైడ్రా అంటే భద్రత.. భరోసా



- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్, సెప్టెంబర్28 :** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం

మిగతా 2 లో

### మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న నగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి



## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం • మాజీమంత్రి హరీష్ రావు



.. వివరాలు 5లో



## తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్

రండి.. సమస్యలు చెప్పండని నేతల పిలుపు

.. వివరాలు 6లో

## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

భారతీయ కళా మహోత్సవ్ ప్రారంపోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

పాల్గొన్న ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు, కళాకారులు

అక్టోబర్ 6 వరకు కొనసాగనున్న భారతీయ కళా మహోత్సవ్



హైదరాబాద్: దేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం, ప్రోత్సహించడం అందరి సమష్టి బాధ్యతని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, సంగీతం, కళలు, సంప్రదాయ వస్త్రధారణను దేశ వారసత్వంగా అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజల సంప్రదాయాలు, జాతుల గురించి దేశ ప్రజలందరికీ తెలియజేసేందుకే 'భారతీయ కళా మహోత్సవ్'ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ కళా మహోత్సవ్ తొలి ఎడిషన్‌ను సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈశాన్య, దక్షిణాది ప్రాంతాల మధ్య వారధిగా

(మిగతా 2వ పేజీలో)



### ఫ్యామిలీ డిజిటల్ కార్డులో

## యజమానిగా మహిళే

- ఈ అంశంపై అధికారులతో ప్రత్యేక భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్యశ్రీ, ఇతర పథకాల వివరాలు
- ప్రస్తుతం అందుబాటులోని సమాచారం ఆధారంగా కుటుంబాల నిర్ధారణ
- వచ్చే నెల 3 నుంచి పైలట్ ప్రాజెక్టుగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని నిర్దేశం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో మహిళలనే ఇంటి యజమానిగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలను కార్డుల వెనుకభాగంలో ముద్రించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు (ఎఫ్‌డీసీ)లపై శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశంపై ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్తాన్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్రలో పర్యటించిన అధికారుల బృందం... తమ అధ్యయనానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చింది. కార్డుల రూపకల్పనలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను సీఎంకు వివరించింది. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు సీఎం పలు ఆదేశాలు, సూచనలు చేశారు. ప్రస్తుతమున్న రేషన్, ఆరోగ్యశ్రీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని సమాచారం ఆధారంగా

(మిగతా 2వ పేజీలో)

## బలవంతంగా ఖాళీ చేయించం.. ఒప్పించి పంపిస్తాం: రంగనాథ్

- ఖాళీ చేయడం తప్పనిసరి.. 2 నెలల్లో పునరావాస ప్రక్రియ పూర్తి చేస్తాం
- 10,600 ఇళ్లను ఖాళీ చేయించి 23 ప్రాంతాలకు తరలిస్తాం
- డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు కొత్తగా రూ.300 కోట్లతో ఇళ్లు నిర్మిస్తాం
- 'మూసీ ప్రాజెక్టు'పై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ వెల్లడి
- హైడ్రా అంటే బూచి కాదు భరోసా.. అనుమతులు లేని నిర్మాణాలనే కూల్చేస్తాం: రంగనాథ్



హైదరాబాద్: మూసీ నది రివర్ బెడ్‌తోపాటు బఫర్ జోన్‌లో 10,600 ఇళ్లు, నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించామని.. ఆ ఇళ్లను ఖాళీ చేయించి కుటుంబాలను 23 ప్రాంతాలకు తరలిస్తామని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తెలిపారు. రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా గుర్తించిన ఇళ్లను ఖాళీ చేయడం తప్పనిసరి అంటూనే.. ఎవరినీ బలవంతంగా ఖాళీ చేయించబోమని, ఇళ్లు కూల్చబోమని

(మిగతా 2వ పేజీలో)

### శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం

## తిరుపతి చేరుకున్న సిట్ బృందం

- గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో సిట్ ఏర్పాటు
- నేడు తిరుపతి చేరుకున్న సిట్
- తిరుపతిలోని పోలీస్



## వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు..ప్యాలెస్ లోని పెద్ద దొంకలూ కదలాలి

వేల కోట్లు దోచుకున్న ఘనాపాఠి ఎవరో అందరికీ తెలుసు: షర్మిల





## అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది

జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ

# బలవంతంగా ఖాళీ చేయించం..
# ఒప్పించి పంపిస్తాం: రంగనాథ్



చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో తరలింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇక "జీహెచ్ఎంసీ, ఇతర స్థానిక సంస్థల నుంచి అనుమతి పొంది బఫర్‌జోన్లలో నిర్మించిన ఇళ్లను నేరుగా కూల్చివేయడం లేదని.. ఆ అనుమతులు రద్దు చేసిన తర్వాతే కూలుస్తున్నామని 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో దానకిశోర్, రంగనాథ్ కలసి మీడియాతో మాట్లాడారు.

**2026 జూన్ నాటికి మూసీలో మంచినీరు: దానకిశోర్**

మూసీ రివర్ ఫ్రంట్‌లో భాగంగా 2026 జూన్ నాటికి మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ చెప్పారు. "గోదా వరి నుంచి 5 టీఎంసీల నీటిని మూసీలోకి తరలిస్తాం. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కోసం ఏజెన్సీలను పిలుస్తున్నాం. మూడు నెలల క్రితం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు మూసీ నది వెంట 55 కిలోమీటర్ల మేర సర్వే చేశారు. అందులో భాగంగా గుర్తించిన ఇళ్లకు వెళ్లి మార్కింగ్ చేసి, రిలొకేషన్ కోసం ఎంపిక చేసిన ప్రాంతాలకు పంపించే ప్రయత్నం చేస్తున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల విలువ చేసే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తున్నాం. కొత్తగా వెళ్లే ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలతోపాటు ఉపాధి లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటివరకు 974 ఇళ్లను సర్వే చేసి.. 576 ఇళ్లకు మార్కింగ్ చేశాం. వారిలో 470 కుటుంబాలు ఖాళీ చేసి వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. శుక్రవారం 50 మంది పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లగా.. శనివారం 200 కుటుంబాల వరకు వెళ్లాయి. 2 నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. మూసీని ఖాళీ చేసేందుకు అక్కడి కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయి.."అని దానకిశోర్ వెల్లడించారు. అయితే కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళతామని చెప్పారు. మూసీ రివర్‌బెడ్‌లో నివసిస్తున్న ఇంటి యజమానులతోపాటు కిరాయిదారులకు పునరావాసం, ఉమ్మడి కుటుంబం కాకుండా వారి వారసులకు ఇళ్లు కేటాయించే అంశం కూడా పరిశీలనకు వచ్చిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఓనర్లకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నామని వివరించారు. మూసీలో నిర్మించిన ఎంజీబీఎస్ బస్‌స్టేషన్, మెట్రో రైల్వేస్టేషన్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

**అనుమతులు రద్దయ్యాకే ఇళ్లు కూల్చేశాం: రంగనాథ్**

జీహెచ్ఎంసీ, ఇతర పట్టణ స్థానిక సంస్థలు అనుమతులు ఇచ్చిన ఇళ్లను తాము కూల్చలేదని 'హైడ్రా'కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. బఫర్‌జోన్లలో నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులను మున్సిపాలిటీలు రద్దు చేసిన తరువాతే కూల్చివేశామని చెప్పారు. ఇప్పటివరకు కూల్చినవన్నీ అనుమతులు లేని నిర్మాణాలు, లేదా అనుమతులు రద్దయిన నిర్మాణాలేనని తెలిపారు.

"బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్యకు హైడ్రాకు సంబంధం లేదు. హైడ్రా బూచి కాదు. భరోసా. హైడ్రా సైలెంట్‌గా లేదు. తన పని తాను చేస్తుంది. ధనవంతుల ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు, కట్టడాల జోలికి వెళ్లడం లేదనేది వాస్తవం కాదు. వారి ఆక్రమణల కూల్చివేతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన కాలేజీలపై వచ్చిన ఫిర్యాదుల విషయంలో.. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోతారనే చర్యలు తీసుకోలేదు. ఓఆర్ఆర్ లోపల 565 చెరువులను గుర్తించాం. ఇందులో 136 చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించాం. మిగతావి కూడా గుర్తించాక అన్ని వివరాలు వెబ్‌సైట్లో పెడతాం.."అని రంగనాథ్ తెలిపారు.

# లులూ..బ్యాక్ టు ఏపీ!



విధ్వంసకర, కక్షపూరిత విధానాలకు పాల్పడటంతో అనేక పారిశ్రామిక సంస్థలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. లులూ సంస్థ కూడా ఒప్పందాలను రద్దు చేసుకుని రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయింది. ఇటీవల సాధారణ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ రాష్ట్రంలో పరిశ్రమలను ఆకర్షించేందుకు అహర్నిశలు కృషి చేస్తుండటంతో లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థ మళ్లీ రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. విశాఖపట్నంలో ఇంతకుముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన మెగా షాపింగ్ మాల్‌తోపాటు మల్టీప్లెక్స్, హైపర్ మార్కెట్‌ల ఏర్పాటు, విజయవాడ, తిరుపతి నగరాల్లో మల్టీప్లెక్స్‌ల నిర్మాణం, మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. వీటిపై చర్చించేందుకు లులూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ శనివారం తమ బృందంతో కలిసి అమరావతికి వచ్చి ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు లులూ గ్రూప్ బృందంతో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. లులూ గ్రూప్ ప్రతిపాదించిన ప్రాజెక్టులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టనున్న పెట్టుబడులపై సీఎం చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం తీసుకువస్తున్న అత్యుత్తమ నూతన పారిశ్రామిక పాలసీల గురించి సీఎం వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసతోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం దెబ్బకు భయపడి పారిపోయిన లులూ గ్రూపు తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ యూసుఫ్ అలీతోపాటు వచ్చిన ప్రతినిధులను చంద్రబాబు సత్కరించారు. లులూ వంటి సంస్థల రాకతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామికవేత్తల్లో చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి ప్రయోజనకరమని చంద్రబాబు అన్నారు. అనంతరం లులూ ప్రతినిధి బృందంతో చర్చల సారాంశాన్ని చంద్రబాబు ఎక్స్ వేదికగా వివరించారు. 'లులూ గ్రూప్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఆ సంస్థ చైర్మన్ యూసుఫ్ అలీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అష్రఫ్ అలీ, ఇతర ప్రతిని?ధి బృందంతో ప్రొడక్టివ్ మీటింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులతోపాటు వైజాగ్‌లో మాల్, మల్టీప్లెక్స్, హైపర్ మార్కెట్, విజయవాడ, తిరుపతిల్లో మల్టీప్లెక్స్‌ల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై చర్చించాం. లులూకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం, మద్దతు అందిస్తుంది" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.



## రాజస్థాన్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డును
# అందుకున్న మూల రియాన్స్ గౌడ్
### అభినందించిన
### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనంజయ్‌గౌడ్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు రాజస్థాన్ క్రికెట్ టోర్నమెంట్స్ లో పాల్గొన్నారు హైదరాబాద్ వాస్తవ్యులు మూల కీర్తన విశాల్ గౌడ్ కుమారుడు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మనవడు మూల రియాన్స్ గౌడ్ రాజస్థాన్ క్రికెట్ టోర్నమెంట్ లో బెస్ట్ ఫీల్డర్ గా అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా మూల రియాన్స్ గౌడ్ ను తల్లితండ్రులు మూల కీర్తన విశాల్ గౌడ్, తాత బద్దం ధనుంజయ్ గౌడ్.యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్. పాఠశాల ఉపాధ్యాయులు ప్రముఖులు మూల రియన్స్ గౌడ్ ను అభినందించారు



# అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్
### వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది
### జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ

జమ్మూ, సెప్టెంబరు 28 : అర్బన్ నక్సల్స్ గుప్పిట్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, వారిని బుజ్జగించడానికి ఆ పార్టీ ఏమైనా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. కశ్మీర్‌లో జవాన్ల త్యాగాల గురించి కాంగ్రెసకు తెలియదని దుయ్యబట్టారు. "ఇది కొత్త భారతం. ఇంట్లోకి చొరబడి మరీ హతమారుస్తుంది" అంటూ 2016లో సరిగ్గా ఇదే రోజు (సెప్టెంబరు 28) పాకిస్థాన్‌పై జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్‌ను ఆయన గుర్తుచేశారు. జమ్మూకశ్మీరుకు రాష్ట్ర హోదా తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం అనేది కొద్ది కాలానికి మాత్రమే తీసుకున్న నిర్ణయమని మోదీ వివరించారు. జమ్మూకశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో శనివారం ప్రధాని మోదీ పర్యటించారు. జమ్మూ నడిబొడ్డున ఉన్న ఎమ్ఏఎమ్ స్టేడియంలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్- ఎన్‌సీ కూటమి, పీడీపీ పార్టీలపై విరుచుకుపడ్డారు. కశ్మీర్ ప్రజలకు ఆ మూడు పార్టీలు అన్యాయం చేశాయన్నారు. అవి తమ కుటుంబాలకు మేలు చేసుకున్నాయేగానీ, అంతులేని బాధల్లో ఉన్న కశ్మీరీలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. లోపాయికారీ కాంగ్రెస్ రాజకీయాలు, నిర్లక్ష్యమే కశ్మీరీలకు శాపాలుగా మారాయన్నారు. "పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్ విశ్వసనీయతను ప్రశ్నించే కాంగ్రెస్ ద్రోహాన్ని మరవగలమా? ఓటుబ్యాంకు కోసం విదేశీ చొరబాటుదారులకు కాంగ్రెస్ స్వాగతం పలుకుతోంది. సొంత ప్రజలను మాత్రం అవమానిస్తోంది" అని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మోదీ అన్నారు. బీజేపీకి మాత్రమే ఆ శక్తి ఉన్నదని స్పష్టం చేశారు. "తమను గెలిపిస్తే పాత వ్యవస్థను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్-ఎన్‌సీ, పీడీపీ చెబుతున్నాయి. బీజేపీకి అధికారం కట్టబెడితే మహిళా సాధికారికత కోసం పాటుపడతామని వివరించారు. "స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటుచేసి అక్కచెల్లెమ్మలను ధనవంతులను చేస్తాం. తగిన శిక్షణ ఇప్పించి డ్రోన్లను వారికి ఇప్పిస్తాం" అని తెలిపారు.

## సాంస్కృతిక వారసత్వాన్ని
# కాపాడుకోవాలి

ఈ ఉత్సవం నిలుస్తుందన్నారు. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ మాట్లాడుతూ దేశంలోని విభిన్న సంస్కృతుల ప్రదర్శన దేశ ఐక్యతను చాటుతుందన్నారు. మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్రపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్, అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ కె. త్రివిక్రమ్ పట్నాయక్, మణిపూర్, అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ గవర్నర్ సీ.హెచ్. విజయశంకర్, సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆయా రాష్ట్రా ల కళాకారులు, అధికారులు పాల్గొ న్నారు. ఈ ఉత్సవంలో ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించనున్నారు. అక్టోబర్ 6 వరకు ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల మధ్య సందర్శకులను అనుమతి https://visit.rasht rapatibhavan.gov.in ద్వారా స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు. ముగిసిన రాష్ట్రపతి రాష్ట్ర పర్యటన: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఒక రోజు రాష్ట్ర పర్యటన ముగిసింది. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, సీత క్క, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేంద్ర, సీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 'కళామహోత్సవ్'ను ప్రారంభించారు. రాత్రి తిరిగి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులో యజమానిగా మహిళే

కుటుంబాలను నిర్ధారించాలన్నారు. ఇతర రాష్ట్రాల కార్డు ల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి సమాచారం సేకరించాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఎఫ్‌డీసీ కోసం సమాచార సేకరణ, వాటిల్లో ఏయే అంశాలు పొందుపరచడంతోపాటు మార్పుచేర్పుల వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదరతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందు లో జత చేయాల్సిన లేదా తొలగించాల్సిన అంశాల సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి రెండేసి ప్రాంతాలను (ఒక గ్రామీణ, ఒక పట్టణ) పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని వచ్చే నెల 3 నుంచి కుటుంబాల నిర్ధారణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదర్, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి పాల్గొన్నారు.

## ఏపీలో అక్టోబరు 3 నుంచే దసరా సెలవులు

తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన లోకేశ్... అక్టోబరు 3 నుంచే దసరా సెలవుల ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు. తద్వారా ఏపీలో విద్యార్థులకు 12 రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబరు 2న గాంధీ జయంతి కాగా... ఆ రోజుతో కూడా కలుపుకుంటే అక్టోబరు 13 వరకు మొత్తం 12 రోజులు సెలవులు వస్తాయి. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మంత్రి నారా లోకేశ్ దసరా సెలవులపై నిర్ణయం తీసుకున్నారు.



### శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం
## తిరుపతి చేరుకున్న సిట్ బృందం

తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణల నేపథ్యంలో, నిగ్గు తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం సిట్ ను నియమించిన సంగతి తెలిసిందే. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలోని సిట్ బృందం నేడు తిరుపతి చేరుకుంది. తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్, టీటీడీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశం దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది. కాగా, లడ్డూ కల్తీపై దర్యాప్తు చేసేందుకు సిట్ బృందం మూడ్రోజుల పాటు తిరుపతిలోనే ఉండనుంది. కల్తీ నెయ్యి వాడకం వెనుక ఎవరున్నారన్న కోణంలో సిట్ దర్యాప్తు సాగనుంది. తిరుపతి వచ్చిన సిట్ బృందంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠితో పాటు తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు ఉన్నారు.

## వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు..
## ప్యాలెస్‌లోని పెద్ద డొంకలూ కదలాలి
### వేల కోట్లు దోచుకున్న ఘనాపాఠి ఎవరో అందరికీ తెలుసు: షర్మిల



అమరావతి, సెప్టెంబరు 28 : 'వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీలో వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు... పెద్ద డొంకలూ కదలాలి. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెసలో ఉన్నా విచారణ జరపాలి' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. శనివారం ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'గనుల శాఖలో రూ.2,566 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన ఘనుడు వెంకటరెడ్డి అయితే... తెర వెనుక ఉండి సర్వం తానై రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకు తిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు. టెండర్లు, ఒప్పందాలు, ఏపీఎండీసీ నిబంధనలన్నీ బేఖాతరు చేసి అనుకున్న కంపెనీలకు టెండర్లను కనిపెట్టారు. ఎన్‌జీటీ నిబంధనలనూ తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వంలో మైనింగ్ కుంభకోణంపై ఏసీబీతో పాటు సమగ్ర విచారణ జరిపించాలి. పెద్ద తిమింగలాన్ని పట్టుకునేలా దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ కోరండి' అని షర్మిల విజ్ఞప్తి చేశారు. తన సందేశాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ట్యాగ్ చేశారు.



## జాతీయ సదస్సులో పాల్గొన్న రాచర్ల శ్రీనివాస్ ను అభినందించిన ఉపాధ్యాయులు

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 28(వార్త మిర్రర్):ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన ఏఐఎఫ్టిఓ (అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సమైక్య ) జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో..జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ విద్యా రంగా సమస్యలపై దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో జరిగే చర్చ వేదికల్లో పాల్గొన్నందుకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయులు అభినందిస్తూ ఆత్మీయంగా సన్మానించినారు.సంఘాలకతీతంగా సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోనె శ్రీనివాస్ , నక్క తిరుపతి , హట్కర్ రతన్ సింగ్ , తౌటం స్వామి , వంగపల్లి శంకర్, లంగరి గణపతి ., తిరుపతి., అల్లం రాజు,రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు గా- గడ్డమీది పాండురంగం గౌడ్ - ప్రధాన కార్యదర్శిగా - మంగు భాస్కర్



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 28( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం లో జరిగిన పిఆర్టీయు యాదగిరిగుట్ట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు గా గడ్డమీది పాండురంగం గౌడ్, ప్రధాన కార్యదర్శి గా మంగు భాస్కర్, అసోసియేట్ అధ్యక్షులు గా కోమటి సతీష్,మహిళ ఉపాధ్యక్షురాలు గా దూలిపాల శోభ రాణి, కార్యదర్శిగా గోవింద రావు, మహిళ కార్యదర్శి గా నాగలక్ష్మి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పిఆర్టీయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాలిగామ రామ్మోహన్ రావు , శదర్మరపు వెంకటయ్య, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డ మీది పాండురంగం గౌడ్ మాట్లాడుతూ జి వో నంబర్ 25 వల్ల ప్రాథమిక పాఠశాల మనుగడకు నష్టం వాటిల్లుతుందని, దానిలో వెంటనే మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రాష్ట్ర సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై వచ్చే నెల 5న బతుకమ్మ సంబురాలు - సగర మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సగర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ సహకారంతో తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన ప్రకారం 6వ తేదీ కాకుండా 5వ తేదీ శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది .వచ్చే నెల 5వ తేదీ శనివారం రోజు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరపనున్నాము. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా సంఘాల నాయకురాళ్లతో పాటు హైదరాబాదులో ఉన్న ప్రధాన ప్రాంతీయ సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలను ఈ ఉత్సవాలలో భాగస్వాములను చేయాలని రాష్ట్ర మహిళా సంఘం నిర్ణయం తీసుకుంది. సగర బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర మహిళా మంత్రులు శ్రీమతి సీతక్క, శ్రీమతి కొండ సురేఖ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి లను ఆహ్వానించాలని రాష్ట్ర సగర మహిళా సంఘం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సగర మహిళలు పెద్ద సంఖ్యలో ఈ బతుకమ్మ సంబరాలలో హాజరై మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబింప చేయడంతో పాటు సగర మహిళల చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిస్తున్నాము. అని అన్నారు



## పంచాయత్ రాజ్ జాయింట్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 28.

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని కల్వకోట గ్రామాన్ని పంచాయత్ రాజ్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, డిపిఓ రఘువరన్, ఆకస్మికంగా సందర్శించి నేషనల్ పంచాయత్ అవార్డ్స్ లో భాగంగా గ్రామంలోని పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాలు ,సబ్ సెంటర్ తనిఖీ నిర్వహించి రికార్డ్స్ పరిశీలించడం జరిగింది . గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులగురించి తెలుసుకొని తగు సూచనలు చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మావతి , ఎంపీఓ నీరజ , ఏపీఎం అశోక్ , ఎపిఓ నవీన్ , అంగన్వాడీ సూపెర్వైజర్ భాగ్యలక్ష్మి ,టిఎ వేణు , పంచాయతీ కార్యదర్శి ఇళయ చంద్ర , ప్రవీణ్ కుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్స్, ఎఎన్ఎం , ఆశ వర్కర్ , మహిళా సంఘ సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది .

# కల్వకుర్తి పట్టణం లో బీసీ మహా ధర్నా

**తెలంగాణకి చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..తీన్మార్ మల్లన్న**

**రాబోయే రోజుల్లో బీసీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం..తీన్మార్ మల్లన్న**

**స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**



కల్వకుర్తి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ మహా ధర్నా కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, హాజరయ్యారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి నాటి నుండి ఇప్పటివరకు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని దేశంలో కుక్కలకు నక్కలకు లెక్కలు ఉన్నాయి కానీ బీసీల జనాభా లెక్కలు లేవని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరి సీఎంగా కొనసాగుతారని తదుపరి బీసీ వర్గానికి చెందిన వ్యక్తి సీఎంగా రాబోతున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తరుపున బీసీ కుల గణన జరిపి 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశ పెడతామని అధికార పార్టీకి చెందిన నేతగా తాను హామీ ఇస్తున్నట్లు తీన్మార్ మల్లన్న తెలిపారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతగా ఏర్పడి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను సాధించుకోవాలని అన్నారు. కెసిఆర్ కేటీఆర్ నాయకత్వంలో బిసి నాయకులను తమిళనాడు రాష్ట్రనికి బిసి రిజర్వేషన్ ఏ విధంగా అమలవుతున్నాయో తెలుసుకోవడానికి 40 మంది బిసి నాయకులను పంపించారని ఆ రాష్ట్రంలో బీసీలకు 69 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ఏ విధంగా జరుగుతుందో స్టడీ చేయడానికి పంపించడం జరిగిందని అందుకు కేసీఆర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ బీసీల ధర్నా పార్టీలకతీతంగా జరుగుతా ఉందని కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిందని కానీ ఇప్పటివరకు ప్రభుత్వం వచ్చి పది నెలలు అవుతున్న బీసీల రిజర్వేషన్ గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ యొక్క ధర్నా బీసీల హక్కుల కోసం జరుగుతున్న బిసి ధర్నా కార్యక్రమం అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తే 24 వేల మంది కొత్త బీసీ నాయకులు వస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడిన విధంగా కామారెడ్డి లో మాట్లాడిన ప్రతి మాటను తూచ తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామ గ్రామన బీసీల కోసం ప్రతి మండలానికి బీసీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 20 మాత్రమే గురుకుల పాఠశాల ఉండేవని కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 240 గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి వేల కోట్ల రూపాయలు బీసీలకు ఇచ్చిండని గుర్తుచేశారు. అందరం కలిసి ఐక్యతతో రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి ఉద్యమ నాయకులు జర్నలిస్టు కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లా రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష,కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, తెలంగాణ బీసీ ఉద్యమ నాయకులు సదానందం గౌడ్,రాజేందర్,గోపాల్, పాండు గౌడు,ధరమోని గణేష్, బీసీలు పాల్గొన్నారు.

# మృతి దేహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించిన యువనేత శ్రీ ధనసరి సూర్య

మంగపేట, సెప్టెంబర్ 28,వార్త మిర్రర్,

శనివారంరోజు మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు పుప్పాలా నరసింహ తల్లి గారు పేరేటమ్మా స్వర్గస్థులు అయ్యారు అని తెలిసి వారి నివాసం వద్దకు వెళ్లి మృతి దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియపరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని వేళలా వారికీ అండగా వుంటా అని భరోసా నిచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య .అదేవిధంగా రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కారం పాపారావు ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా నర్సింహాసాగర ( గాంధీ నగర్ ) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి ప్రభాకర్ తండ్రి ఇటీవల కాలంలో స్వర్గస్థులు అవ్వగా వారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ



కార్యక్రమానికి జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ అండ్ పిజీ .కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 28.కోరుట్ల పట్టణం లోని స్థానిక రామక్రిష్ణ డిగ్రీఅండ్ పిజీ కళాశాల లో తృతీయ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు "ఆవిష్కార్ 2024" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామకృష్ణ కళాశాలల చైర్మన్ మరియు కరస్పాండెంట్ యాద రామకృష్ణ గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్ ,కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ, రామకృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సకినాల రాజు ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## గోసంఘి భావన శంకుస్థాపనకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి

ములుగు, సెప్టెంబర్ 28, వార్త మిర్రర్, శనివారంరోజు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు వెల్పుగొండ ప్రకాష్ గారి ఆధ్వర్యంలో గోసంగి భావన శంకుస్థాపనకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి గారు విచ్చేసి భూమి పూజ నిర్వహించడం జరిగింది.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, జిల్లా మహిళా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మీ – అనిల్ కుమార్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు వేల్పు గొండ పూర్ణ చందర్,మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరి ప్రసాద్, ముత్యకార జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల నరసయ్య,మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి – నరేందర్, మాజీ వార్డు మెంబర్లు పిరిల్ల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నారపు రమేష్ , రాజ లింగం, తుమ్మల శివ,రమేష్ మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు ...



## ములుగు డీపీవో కుటుంబాన్నీ పరామర్శించిన జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు, సెప్టెంబర్ 28, వార్త మిర్రర్,

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయా సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కుమార్ సూచనమేరకు.శనివారంరోజు ములుగు జిల్లా డీపీవో దేవరాజ్ తండ్రి ఇటీవలే మరణించన విషయం తెలియగానే వారి స్వగ్రామం పరకాలలో డీపీఓ తండ్రి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ములుగు జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి,మాజీ చల్వాయి ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి – అనిల్ కుమార్ యాదవ్



## జగిత్యాల జిల్లాలో హైడ్రా తరహా చట్టం తేవాలని జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డిని కోరిన డాక్టర్ పేట భాస్కర్.

కోరుట్లవార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 28.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయంతో తీసుకవచ్చిన హైడ్రా తరహా చట్టం జగిత్యాల జిల్లాలో అమలు చేయాలని అనేక చెరువులు కుంటలు అన్యాక్రాంతం అవుతు కబ్జాదారుల కబంధ హస్తల్లో బందీగా మారాయని వాటిని కాపాడలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కోరినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తెలిపారు. శనివారం టిపిఎస్ జేఏసీ, కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ బి సత్యప్రసాద్ ను, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కలిసి పలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కోరుట్ల లోని మద్దెలచెరువు, తాళ్లచెరువు, కంచెరకుంట మరియు గొలుసుకట్టు కాలువలు, శిఖం భూములు బఫార్ జోన్ల స్థలాలు వాగు పరివాహక ప్రాంతాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని హద్దులు నిర్ణయించి కాపాడాలని కోరగ సానుకూలంగా స్పందించారని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు బట్టు సుదర్శన్, షాహిద్ మహ్మద్ షేక్, శనిగారపు రాజేష్,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం డి ముఖ్రామ్,ఎఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## సంవత్సరిక కార్యక్రమానికి హాజరైన యువనేత ధనసరి సూర్య

మంగపేట, సెప్టెంబర్ 28, వార్తమిర్రర్,

శనివారంరోజు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింత పరమాత్మ తల్లి స్వర్గీయ అంకాయమ్మ సంవత్సరిక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఆ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనాయకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య ముఖ్య అతిధిగా హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమం లో...రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన కడప గండి తండా ప్రజలు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 28:( వార్త మిర్రర్ )మాజీ సర్పంచ్ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులకు కడప గండి తండా గ్రామ ప్రజలు అందరూ కలిసి వారి వంతు 65000 రూపాయలు చేశారు పెద్ద ఎత్తు అమౌంట్ సహకరించిన వారు 1) కె .రాము (5000)2)వాలపల్లి విలేజ్ సెక్రటరీ వెంకటేష్ (2000)3) కె .శంకర్ (2000)4) కె .గణేష్ (1000)5) కె .మోహన్(1000)6) కె.కిషన్(1000) 7) కె.రాజేందర్(1000)



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన "ముచ్చర్ల జనార్దన్ రెడ్డి"

ఊర్కొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గువ్వా సాలమ్మ మరణించడం జరిగింది.ఈ విషయాన్ని ఊ ఊర్కొండ బిజెపి మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు ఎం జె ఆర్ గారికి తెలియజేయడంతో వెంటనే ఆ మృతురాలీ కుటుంబ సభ్యులకు సహాయం అందజేయమని రూ"5000 రూపాయలను పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ కే.గోపాల్ బిజెపి మండల అధ్యక్షులు ఆంజనేయులు,బండెల సుజీవన్ రెడ్డి,తిరుపతిరెడ్డి వారితో పాటు జి.గణేష్, జి. రాజు, టి.గణేష్, కె.మల్లయ్య, టి.యాదయ్య, జి.చంద్రయ్య, జి.జగన్, కుటుంబ సభ్యులు బలరాం లింగమయ్య పరశు రాములు,నరేష్, తదితర బంధువులు పాల్గొనడం జరిగింది.



## మృతురాలి కుటుంబానికి ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత

ఊర్కొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ సాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు. భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బి.జంగారెడ్డి ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు అనిల్, లాలయ్య, చంద్రయ్య, దశరథం, ఎల్లయ్య, లక్ష్మయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ వస్తువుల పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజు మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కార్మికుల భద్రతకు అవసరమైన హెల్మెట్లు, గ్లోవ్స్, మాస్కులు, గమ్ బూట్లు వంటి సురక్షిత పరికరాలను అందించారు. మున్సిపల్ అధికారులు కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించి ఈ వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు కార్మికు లకు పర్యావరణం శుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో చెప్పి, వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సేఫ్టీ వస్తువులు ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి

**హైడ్రా పేరుతో హామీలను గాలికి వదిలిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య**

**జిల్లా కార్యదర్శి సంకె రవి**

మందమర్రి సెప్టెంబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి లు ఆరోపించారు. సిపిఎం పార్టీ చెన్నూరు ఏరియా మహాసభ పార్టీ నాయకులు కావేరి రవి, బోండ్ల సరిత ల అధ్యక్షతన శనివారం చెన్నూరు పట్టణంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగల హక్కులను కాలరాస్తూ, ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, లేని పక్షంలో ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా, వైద్యం ప్రతి ఒక్కరికి అందించే విధంగా చూడాలని, ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందించే బాధ్యత ప్రభుత్వాలదే అని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా



అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో రోడ్లు, కాలువలు నిర్మించాలన్నారు. పోడు సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అటవీశాఖ దౌర్జన్యాలు నిలిపివేయాలన్నారు. చెన్నూరు ప్రాంతంలో కులవ్యవస్థ కొనసాగుతుందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి వైఖరిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రాణహిత, కాళేశ్వరం ముంపులో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం చెన్నూరు, భీమారం, కోటపల్లి మండలాలను కలుపుతూ సిపిఎం చెన్నూరు నూతన ఏరియా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెన్నూరు ఏరియా కమిటీ కార్యదర్శిగా బోడంకి చందు, కమిటీ సభ్యులుగా కావేరి రవి, బోండ్ల సరిత, సిడం సమ్మక్క, కరీంబి, ఆత్రం శ్రావణ్ కుమార్, రాతిపల్లి నగేష్, నాగజ్యోతి, ఉమారాణి, జే మారయ్య, పేదం పద్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాయిరాల రాములు, తాండ్ర అనిల్, బండారి రాజేశ్వరి, రేణుక, యామిని, రమాదేవి, సహన, మధు, కుమార్, లక్ష్మీ, భూదక్క లు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి

మందమర్రి సెప్టెంబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి

స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని భగత్ సింగ్ యువత సభ్యులు అందే శ్రీకాంత్, రాయబారపు కిరణ్ లు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం శాంతితోనే కాకుండా పోరాటలతో సైతం సాధించవచ్చునని ఉద్దేశ్యంతో పోరాటం జరిపి, 23 ఏళ్ల అతిపిన్న వయస్సులో అమరుడైన భగత్ సింగ్ నుండి నేటి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని తెలిపారు. యువత నేటి కాలంలో పక్కదారి పట్టకుండా సరైన దారులు నడుస్తూ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువత సభ్యులు పాల్గొన్నారు.



## బస్ షెల్టర్ వద్దనే బస్సులు ఆపాలి

మందమర్రి సెప్టెంబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ లోనే బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బిఎస్పీ ఆధ్వర్యంలో శనివారం టిజిఆర్టీసీ మంచిర్యాల డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పట్టణ, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం నేషనల్ హైవే అథారిటీ వారు పట్టణ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నూతన బస్సు షెల్టర్ నిర్మాణం చేసినప్పటికీ బస్ షెల్టర్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆగపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. పాత బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆగడంతో స్కూల్ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, లారీలు ఒకే చోట చేరి, ట్రాఫిక్ జామ్ అవుతూ, ప్రమాదాల సైతం జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, కొత్తగా నిలిచిన బస్సు షెల్టర్ వద్దే బస్సులు ఆగేలా కంట్రోలర్ ను నియమించి, ప్రయాణికులకు తోడ్పడగలరని కోరారు.



## గ్యాస్ రాయితీ పత్రాలు అందజేత

మందమర్రి సెప్టెంబర్ 28: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు ఎంపికైన వారికి గ్యాస్ రాయితీ ధృవపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్ ఉపేందర్ గౌడ్లు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి అభయ హస్తం కార్యక్రమం లో 500 రూపాయలకే గ్యాస్ రాయితీ అమలు చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదని రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి, ధన్యవాదాలు తెలియజేశారు.గ్యాస్ రాయితీ మహిళలకు ఒక వరమని ఆర్థిక భారం తగ్గించడం కోసం 500 కే గ్యాస్ అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆలం శంకర్,మంకు రమేష్,ఎండి సుకూర్,సొత్తుకు ఉదయ్,బుర్ర ఆంజనేయులు గౌడ్, ఆకు దారి శ్రీనివాస్, నరసింహ, సాయి,సీనియర్ అసిస్టెంట్ రాణి,డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, ఆర్పీలు లక్ష్మి ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## విస్డం హైస్కూల్లో వైభవంగా ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విస్డం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డా.ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పువ్వులను కూడా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని పండగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. రావణాసురునిపై రాముడు విజయం సాధించినందుకు గాను కౌరవులపై పాండవులు సాధించిన విజయానికి చిహ్నంగా విజయదశమి జరుపుకుంటారన్నారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా విద్యార్థుల వేషధారణలు, బతుకమ్మల తయారీ, పిల్లలు పాడిన బతుకమ్మ పాటలు, వాటిపై చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చివరగా మహిషాసుర మర్దన కార్యక్రమాన్ని చూస్తూ విద్యార్థులు అంతా కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, పోషకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గొల్లపెల్లి నూతన తహసీల్దార్ కి ఘన సన్మానము

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28ఇటీవల సారంగాపూర్ నుండి గొల్లపెల్లి మండలానికి బదిలి పై వచ్చి గొల్లపెల్లి తహసీల్దార్ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించినకే.వరందన్ ని లక్ష్మీపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు గొందుల లావణ్య-జలపతి కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జలపతి మాట్లాడుతూ నూతన తహసీల్దార్ కే.వరందన్ ఆధ్వర్యంలో గొల్లపెల్లి రెవిన్యూ వ్యవస్థ మరింత ప్రగతి పథంలో ముందుకెళ్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీపూర్ గ్రామ నాయకులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం,పినపాక: సెప్టెంబర్ 28 వార్త మిర్రర్, దసరా పండుగ సందర్భంగా స్వర్ణాంధ్ర యూత్ ఆధ్వర్యంలో గోపాలరావుపేట గ్రామంలో నిర్వహించు దసరాక్రికెట్ మెగా టోర్నమెంట్ పోస్టర్ ను ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సైరాజ్ కుమార్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ వాతావరణంలో విద్యార్థులు ఉద్యోగస్తులు తమ సొంత గ్రామాలకు వచ్చి బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా కుటుంబ సభ్యులతో, మిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకుంటారు అని ఇలాంటి సందర్భంలో అందరూ ఇష్టపడే క్రికెట్ క్రీడాలను నిర్వహించడం వల్ల అందరూ క్రీడలలో పాల్గొనుటకు ఇష్టపడతారని. పండగ వాతావరణం లో పినపాక మండలంలో ఆరు మండలాల స్థాయిలో ఇంత పెద్ద ఎత్తున క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బూర శంకర్, పినపాక ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ బిల్లా నాగేంద్రబాబు, సనప భరత్,సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నిట్టా వెంకటేశ్వర్లు , సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, కొంపెల్లి నాగేశ్వరరావు, గాడుదుల దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడీ దాడులపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించారు.

మణుగూరు, సెప్టెంబర్ 28 వార్త మిర్రర్, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల లోపాయికారి ఒప్పందంలో భాగంగానే రాష్ట్రంలో ఈడీ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడీ రైడ్స్ ఈ కుట్రలో భాగమేనని అన్నారు. 2014లో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 96 శాతం ప్రతిపక్షాల మీదనే దాడులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్ష పార్టీల నేతలపై బీజేపీ అక్రమ కేసులు బనాయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అక్రమ కేసులను మేం రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు స్వర్గీయ నల్లెల కుమారన్న జయంతి వేడుకలు అన్ని మండల కేంద్రలలో ఘనంగా నిర్వహించాలి

### - ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్



ములుగు, సెప్టెంబర్ 28 వార్తా మిర్రర్, ఆదివారం రోజునా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ నల్లెల కుమారస్వామి జయంతి సందర్భంగా ములుగు జిల్లా లోని అన్ని మండల కేంద్రలలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి సర్కార్ దావకన లలో వృద్ధాశ్రమం లో సేవ కార్యక్రమాలు చేసి అదేవిధంగా మొక్కలు నాటే కార్యక్రమం చేయాలనీ కోరుతూ.... పైడాకుల అశోక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ములుగు. కోరారు



## జిల్లాలో ద్వితీయ స్థానంలో రాయికల్ జట్టు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28

జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో రాయికల్ మండల్ కబడ్డీ జట్టు ద్వితీయ స్థానం సాధించిందని పిడి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని పిడిలు కృష్ణ ప్రసాద్, రాజగోపాల్, గంగాధర్ సుజాత, కిషోర్, ప్రతాప్, రవీష్ లు అభినందించారు.



## వికలాంగురాలిని గర్భవతి చేసిన యువకుడిని శిక్షించాలి బాధితురాలి తల్లి , అన్న ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి విజ్ఞప్తి

### ఎంసిపిఐయు నేత మట్టయ్య

మిర్యాలగూడ సెప్టెంబర్ 28:– (వార్త మిర్రర్ తన వికాలాంగురాలైన కూతురిని గర్భవతి చేసిన యువకుడు మోటం రమేష్ పై తగు చర్యలు తీసుకోవాలని కొరుతూ అమ్మాయి తల్లి రెవల్లె తిరుపతమ్మ, అన్న సురేష్ వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన తిరుపతమ్మ , అన్న రేవల్లే సురేష్ వేములపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఈ నెల20నచేశారు, అయిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు వస్కులా మట్టయ్య విలేఖరులకు తెలిపారు. ఆగస్టు 26న పనులకు బయటకు వెళ్లి రాగా వికారాంగులైన తన కూతురికి రక్త స్రావం జరిగి ఉందని ఏమని అడగ్గా సైగలతో చెప్పిందని ఆయన తెలిపారు. ఆమెను మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స చేయించి వస్తుండగా రాకేష్ బాబాయి బాబుగిరి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని దీంతో ఫిర్యాదు చాల ఆలస్యం చేశారని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మట్టయ్య కోరారు.



## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి సైకిల్ బహుకరణ

ఏటూర్ నాగారం, సెప్టెంబర్ 28,వార్తా మిర్రర్, ఏటూరునాగారం గ్రామం లోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లో పేద విద్యార్థి అయినా పూస పల్లవి కి బ్లడ్ డోనర్స్ గౌరవ సభ్యులు బెల్లం శ్రీనివాస్ సహకారం తో సైకిల్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి బాబా దేవాలయం చైర్మన్ ప్రభాకర్ %ం% బ్లడ్ డోనర్స్ గౌరవ సలహాదారులు ఖాజా పాషా విచ్చేసి విద్యార్థులకు పదవ తరగతి లో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న ఇద్దరు విద్యార్థులకు బహుమానం అందచేస్తాం అని అన్నారు. పేదవాడి జీవితాన్ని మార్చేది కేవలం చదువు మాత్రమే అని, చదువు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ మహమ్మద్ మున్నా, మల్యాల పవన్ చామర్తి కిషోర్, రాజేందర్, రోకేష్, రెడ్డి రామ్, కీలకత్తుల ప్రశాంత్ కేజీబీవీ ప్రత్యేక అధికారి మడే అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది శ్రీదేవి, రమాదేవి, స్వరూప, విజయ, వరలక్ష్మి, కౌసల్య, రమ్యకృష్ణ, రేఖరాణి, నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను చేపడుతాం.




మిర్యాలగూడ, సెప్టెంబర్:– (వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎస్టీ బాలికల వసతి గృహంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శులు సైదా నాయక్, వదూద్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యార్థి యువజన ఉద్యమాలు చేపడుతాం అని అన్నారు.23సంవత్సరాల వయసులోనే మన దేశం స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని గడ్డిపోచ తో సమానంగా చిరునవ్వు తో ఉరికొయ్యలకు ఉయ్యాలు ఊగిన భగత్ సింగ్ త్యాగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడానికి పాలక ప్రభుత్వాలు జంకుతున్నాయి ఢిల్లీ స్థాయిలో కూడా త్యాగాలు చేయని నాయకులను డిల్లీస్థాయి లో ప్రచారం చేస్తున్నాయి ప్రభుత్వాలు చిన్న వయసులోనే దేశ కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ చనిపోయిన భగత్ సింగ్ ఆశయాలు పాలక ప్రభుత్వాలు చేర్పివేస్తున్న ఈ దేశంలో యువతి, యువకుల గుండెల్లో చేరగని ముద్రవేసిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. ఈదేశ యువత రాజకీయాల్లోకి వచ్చి భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలకు సేవ చేయాలని అన్నారు.దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా యువతి, యువకులు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతి యువకుల సమస్యలను గాలికి వదిలేసిన బిజెపి ప్రభుత్వంపై బలమైన విద్యార్థి యువజన ఉద్యమాలు నిర్వహించి ఈ దేశ యువతకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను భగత్ సింగ్ పోరాటాన్ని పాఠ్యాంశాలలోకి చేర్పించాలని భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, అనిల్ ఉపేందర్, స్వామి ,కళ్యాణ్ ,హరి, వినోద్, గాయత్రి మమత ,మధులత ,ఇందు ,భవాని, అంజలి తదితరులు పాల్గొన్నారు

# సిబ్బంది సంక్షేమం తో పాటుగా వారు అందించిన సేవల యందు ప్రతిభను గుర్తిస్తూ




విశాఖపట్నం వార్త మిర్రర్ ఉన్నతాధికారుల సమక్షంలో 108 మందికి రివార్డులను అందజేసిన నగర పోలీసు కమీషనర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ప్రతీ నెలా నిర్వహించే క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు ఈ నెలకు గానూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 108 మందికి రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది. నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి చర్యలు తీసుకున్న విషయం విధితమే, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, మహిళలను అక్రమ రవాణా మరియు వ్యభిచారం బట్ట బయలు చేసిన కేసులో, గంజాయి నిందితులను కమాండ్ కంట్రోల్ సహాయంతో అరెస్టు చేసిన కేసులలో, రెండు పోక్సో కేసుల నందు ముద్దాయి అయి ఉండి పరారీలో ఉన్న కఠోర నిందితుడిని అరెస్టు చేసిన కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 108 మంది హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా ఈ రోజు నెలవారీ నిర్వహించే క్రైమ్ మీటింగ్ కు ముందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగినది. విశాఖ నగరంలో ముందెన్నడూ లేని విధముగా స్వయంగా సిపి, తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని సిపి డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# చంద్రబాబు మనస్సే..ఒక అపవిత్రం.



విశాఖపట్నం వార్త మిర్రర్ వెంకన్న ఆలయంలో కొబ్బరికాయలు కొట్టిన దక్షిణ వైసీపీ శ్రేణులువైసిపి అపవిత్రం చెయ్యలేదని శ్రీవారి హారతిపై ప్రమాణం...సీఎం చంద్రబాబు, పవన్ లపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.దేవదేవుని తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ పై వైసిపి అపవిత్రం చేయలేదని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ వెంకటేశ్వర స్వామి హారతి పై ప్రమాణం చేసి స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం విశిష్టతను దెబ్బతీసేలా చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆడుతున్న డ్రామా లో శ్రీవారి లడ్డుపై జరిగిన ఆరోపణలను ఖండిస్తూ అల్లిపురం బలిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి మెట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. వాసుపల్లి గణేష్ కుమార్ తో పాటు దక్షిణ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనెన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ జాన్ వెస్లీ, మూగి శ్రీనివాస్, వైసిపి శ్రేణులు స్వామివారికి హారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మభ్యపెట్టి హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ ను మరిచిపోవాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ అసత్య ప్రచారాలతో చేసిన అపవిత్రాన్ని పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి 6వేల ఆలయాలు పునరుద్ధరించారని, మరో మూడు వేలు నూతన దేవాలయాలు నిర్మించి సనాతన ధర్మాన్ని కాపాడారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో, ప్రధాన ఉత్సవాల్లో 15 సార్లు స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసే భాగ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. సనాతన ధర్మాన్ని నిజంగా పాటించే జగన్మోహన్ రెడ్డి పై హిందుత్వాన్ని నాశనం చేస్తూ ఆలయాలను కూలగొట్టే చంద్రబాబు విమర్శలు చేయడం విడ్డూరం అన్నారు. ఒక డిఫెన్స్ ఉద్యోగిగా ప్రమాణం చేసిన విధంగా ఆఖరి ఊపిరి వరకు దేశ రక్షణకు ఏ విధంగా పనిచేస్తామో అదేవిధంగా వైఎస్ఆర్సిపి ప్రజల సేవకు ఆఖరి ఊపిరి వరకు పని చేస్తుందని వెల్లడించారు. వైసిపి నాయకుడు మూగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి అపవిత్రమైన మతాలతో ఆడుకునే రాజకీయం దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కూటమి ప్రభుత్వం చెయడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ మతం మానవత్వం అని, ప్రజలకు మంచి చేయడమే జగన్మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లు చెన్నా జానకిరామ్, బిపిన్ జైన్, 33 వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్, సర్వేశ్వర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర, ఎర్లమ్మ గుడి చైర్మన్ లండ రమణ, సీనియర్ నాయకులు లింగం శీను, యూత్ నాయకులు రవితేజ, కోన శంకర్, బూరుగుల చిన్న, బుల్లెట్ రవి, కోరాడ సురేష్, చంద్రకళ, లక్ష్మీకాంతం, కృష్ణారెడ్డి, ధర్మారావు, సూర్య, ఆకుల శ్యామ్, ప్రసాదరావు, పులి, సునీత, కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో ఊరి బడులు బాగుపడాలని కార్పొరేట్ విద్యను తలదన్నేలా ఉపాధ్యాయులు బోధించాలి

### మన ఊరు బడి బాగుపడాలి...అందెశ్రీ




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 29

మన ఉపాధ్యాయులు నెల జీతం కొరకు కాక మన పేద పిల్లల అభివృద్ధి కొరకు పనిచేయాలని జయ జయహే తెలంగాణ మన రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ నందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ డాక్టర్ బండారు సుజాత శేఖర్ పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత అందెశ్రీ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తనంతరం మాట్లాడుతూ మన తెలంగాణలో ఊరి బడులు బాగుపడాలని కార్పొరేట్ విద్యను తలదన్నేలా ఉపాధ్యాయులు బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బండారు సుజాత శేఖర్ మంచి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయురాలు మరియు రచయిత్రి అని కొనియాడారు.మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ శ్రీమతి సుజాత మంచి కవయిత్రి అని అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలలో బతుకమ్మ కార్యక్రమాలలో పాల్గొనేవారని ఉపాధ్యాయురాలని ప్రశంసించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ కవి రచయిత కూరెళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ బండారు సుజాత సాహితీ పుత్రిక అని కొనియాడారు. అనేక రచనలు చేసి ప్రశంసలు పొందారని కొనియాడారు.ఎస్ సి ఆర్ టి మాజీ డైరెక్టర్ ఆనంద కిషోర్ మాట్లాడుతూ బండారు సుజాత శేఖర్ ఓపెన్ స్కూల్ పాఠ్యపుస్తకాల రచయిత అని కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు కే శివకుమార్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పరిశోధన చేసి వారు డాక్టరేట్ పట్టా పొందారని ఆ విధంగా డాక్టర్ బండారు సుజాత శేఖర్ అయ్యారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య మండల విద్యాధికారి గురువా రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు మోటే సత్తయ్య ఈ కిషోర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పాలకొర్ల సత్యమ్మ పాల్గొన్నారు. పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీను,నాయకులు పాల్గొన్నారు.గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోరేళ్ళ శ్రీనివాస్, డోకూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ ఉపాధ్యాయ బృందము సిహెచ్ రాంబాబు, భాస్కర్, మహేందర్ రెడ్డి, జయరాజు, శ్రీమతి గీతాంజలి, నాగమణి,శ్రవణ్ కుమార్, అరుణ కుమారి, సలోమి,జనార్దన్ రెడ్డి, నవమి నిరత, సిహెచ్ నరసయ్య, సత్యనారాయణ, మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# థామస్ సార్ మృతదేహానికి నివాళులర్పించిన 91-92 ఎస్ ఎస్ సి బ్యాచ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాబోధనలో నేర్పిన గురువు థమాస్ సార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది,విషయాన్ని తెలుసుకొని కేతేపల్లి గ్రామంలో ఆయన నివాసంలో 91–92 ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు ను పరామర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న సమయంలో ఇంగ్లీష్,సోషల్ ఉపాధ్యాయులు గా విద్యాబోధనలో నేర్పిన గురువుగారు మాకు దూరం కావడం తీరని లోటని పేర్కొన్నారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జక్కిడి వెంకట్ రెడ్డి, ఉప్పల శ్రీను, దేశగోని కృష్ణ, చిలివేరు అంజయ్య, గదరి కిరణ్,తండా బసవయ్య,దూసరి నారాయణ, మహేశ్వరం సంజీవ తదితరులు పాల్గొన్నారు



## కుల, మతాలకతీతంగా పేద దళిత ప్రజల తరపున పోరాడిన మహాకవి గుర్రం జాషువా

మిర్యాలగూడ, సెప్టెంబర్ :-28 (వార్త మిర్రర్) నిఖిల లోకం ఎట్లు నిర్ణయించిన తిరుగులేదు నాకు విశ్వ నరుడ నేను అని తన పదకోశాలతో పోరాట పటిమ కవిత రూపంలో వ్యక్తం చేసిన మహాకవి గుర్రం జాషువా 129,వ జయంతిని నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం జప్తి వీరప్పగూడెం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ గుర్రం జాషువా కుల మతాలకతీతంగా పేద, పీడిత ప్రజల పోరాడిన కవి అని రాజు మరణిస్తే ఒక తార రాలిపోతుందని సుకవి మరణిస్తే ఒక తార గగనం ఎక్కుతుందని రాజు రాతి విగ్రహాలలో జీవిస్తాడని సుకవి ప్రజల నాలుకల యందు జీవిస్తాడని"" తెలియజేసిన కవి అని అన్నారు. అతి సాధారణ మధ్యతరగతి కుటుంబంలో అనేక చిత్కారాలు, చీదరింపులు ఎదుర్కొంటూ పద్మభూషణ్ అవార్డు వరకు వెళ్లడం ఆయన యొక్క కవిత్వ పటిమకు పోరాట తత్వానికి నిదర్శనమని అందుకే ఆయన నిఖిల లోకమెట్లు నిర్ణయించిన తిరుగులేదు నాకు విశ్వ నరుడ నేను అని చీకటికి ప్రతీకైనా గబ్బిలంతో తన యొక్క బాధలను ఏకరువు పెడుతూ ఎవరూ లేని సమయంలో నైనా శివునికి తన బాధను విన్నవించమని ఒక దళితుడిగా ఆవేదన చెందినటువంటి కవి అందుకే నేటి యువత జాషువాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి,పి జగదీశ్వర్ రెడ్డి, వి మాధవి, డి జలరాం, యన్ చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సీబీపీ మిషీన్ సేవలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 28 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో సీబీపీ మెషీన్ సేవలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో శనివారం రోజున సీబీపీ (కంప్లీట్ బ్లడ్ పిక్చర్ ) సేవలను ప్రారంభించడ జరిగిందని, డాక్టర్ శశికాంత్ ప్రోద్బలంతో అరగంట లో రిపోర్ట్స్ ఇవ్వడమనేది జరుగుతుందని ప్రజలందరూ ఇట్టి సేవలను విని యోగించుకోవాలని, కష్టకాలంలో సేవలు అందిస్తున్న డాక్టర్ శశికాంత్ సేవలను కొనియాడారు.



## రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ని కలిసిన రమావత్ జగన్ లాల్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 28... తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మాజీ ఎస్టీ సెల్ చైర్మన్ రామావత్ జగన్ లాల్ నాయక్ కలిశారు.ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గాంధీ నాయక్ తో కలిసి బొకే ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్మాల్ రెడ్డి రామ్ రెడ్డితో అనేక విషయాల మీద వారు మాట్లాడడం జరిగింది. వారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకునికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని చెప్పడం. జరిగిందని వారితో పాటు గణేష్ నాయక్ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నేనావత్ శంకర్ నాయక్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్య దర్శి చందు నాయక్, రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ నాయక్,సురేష్ నాయక్, రామావత్ పాల్గొన్నారు.



## బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్

చింతపల్లి మండలం నెల్వాలపల్లి గ్రామంలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బూరుగు పెద్ద మల్లయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.బూరుగు మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,రమావత్ తులిసిరామ్, తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి,సొసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మర్రు రామారావు,శిమర్ల శ్రీను యాదవ్,తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**




దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్లో షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులులి అనంతరం మాట్లాడుతూ.....భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. ప్రజలలో మత మౌఢ్యాన్ని పెంచే ధోరణలుని భగత్ సింగ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. ప్రజల ఐక్యతను నిర్వీర్యపరచి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా... నేటి కాలంలో నైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే దేశద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాత శక్తులు నెరవేరుస్తున్నాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడని వారు అన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి, జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి.భగత్ సింగ్ కి భారత రత్న ప్రకటించాలి.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి.భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి.వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని,పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షుడు నల్లగాసు సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సమితి సభ్యులు జల్లెల అనిల్, పల్లె దినేష్, సిమర్ల వంశీ, జక్కుల హరిష్, ఎన్ స్టాలిన్,హన్మంత్, మండల సమితి సభ్యులు శివాజీ, గణేష్, రమేష్, శంకర్, దీక్షిత్, అఖిల్ తదితరులు ఉన్నారు

## ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

కొండ మల్లేపల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో దేశం కోసం యుక్తవయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశంకోసం ఉరితాడు ముద్దాడిన యోధుడు అని కొనియాడారు భగత్ సింగ్ పన్నెండేళ్ల వయసులో ఉన్నప్పుడు జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరగగా ఆ సంఘటన ఆయన వ్యక్తిత్వం పై పెను ప్రభావం చూపిందిని, ఆ యుద్ధ భూమిని ముద్దాడి అక్కడ రక్తం తో తడిసిన ఆ మట్టిని తన పూజగదిలో పెట్టుకుని నిత్యం పూజించి బ్రిటిష్ వారిపై పగ తీర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాడని ఆయన అన్నారు. 23 సంవత్సరాల వయస్సులో దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఉరికొయ్యలకు ఊయలలూగిన మహోన్నత విప్లవవీరుని అశయాల సాధనలో సమ సమాజ నిర్మాణంలో యువత ముందుకురావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆయన పేరు చెబితే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేదని భగత్ సింగ్ మాటలు తుపాకీ తూటాల కన్నా విలువైన వని ఆయన అన్నారు. నేటి యువత విద్యార్థులు భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ




కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నేర్లపల్లి జై చరణ్, భాను, అభి, అఖిల్, విఘ్నేష్, గణేష్, చెన్న, విజయ్ కుమార్ మధు తదితరులు పాల్గొన్నారు.




## కామన్ విద్యావిధానం కొరకు ఉద్యమిద్దాం... ఏఐఎస్ఎఫ్ ఓ యు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 28...కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ 117 వ జయంతి ని ఏఐఎస్ఎఫ్ ఓయూ కమిటి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు లెనిన్ మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ భారతదేశాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదుల చెర నుండి విముక్తి చేయడానికై ఉద్యమించి కేవలం రెండు పదుల వయస్సులో నే దేశ స్వాతంత్ర్యం కొరకు ఉరికంబాన్ని సైతం ముద్దాడిన మహోనీయుడని అన్నారు.అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటంతో పాటు సమాజంలో అంటరాని తనానికి,మూఢవిశ్వాసాలకు, అసమానతలకు కారణమైన మతాన్ని, దేవుడు అనే భావనను నిరసించి నాస్తికుడు గా మారాడని,తాను జైలులో శిక్ష అనుభవించే సమయంలో కార్ల్ మార్క్స్, లెనిన్, ఎంగెల్స్, టాల్ స్టాయ్,మాక్సీం గోర్కీ రచనలను విస్తృతం గా అధ్యయనం చేసాడని, స్వాతంత్ర్యం పోరాటంలో భగత్ సింగ్ త్యాగం మరువలేనిదని,భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తి తో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎన్ ఈ పి - 2020 రద్దు కొరకు, ప్రభుత్వం విద్యను, ప్రభుత్వం యునివర్సిటీ లను కాపాడుకోవడం కోసం,విద్యా కార్పోరేటికరణ,కాషాయికరణకు వ్యతిరేకంగా, దేశంలో అందరికీ సమాన విద్య కోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఉప్పల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆరేకంటి భగత్,అశ్వన్, రాధాకృష్ణ, మధు, లింగస్వామి,సలీమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ అందుకున్న రవీందర్ నాయక్ సన్మానించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్

దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ :

కాకతీయ యూనివర్సిటీ నుండి ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన గిరిజన ముద్దుబిడ్డ రవీందర్ నాయక్ ను దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబు రవీందర్ నాయక్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టాను పొందడం చాలా గర్వకారణంగా ఉందని, గిరిజన బిడ్డగా డాక్టరేట్ పొందినందుకు చాలా సంతోషంగా ఉందని వారన్నారు. కృషి పట్టుదల అంటే సాధించలేనిది ఏది లేదని రవీందర్ నాయక్ నిరూపించాడని వారన్నారు. మొక్కవోని సంకల్పంతో దృఢనిచయంతో గిరిజన బిడ్డగా అరుదైన డాక్టర్ పట్టాను పొందడం గొప్ప విషయం అని వారన్నారు. రవీందర్ నాయక్ మరిన్ని ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకోవాలని, మరింత విజయ దిశగా పయనించాలని ఆయన అన్నారు. వారితోపాటు అడ్వకేట్ లు గాజుల ఆంజనేయులు, జగదీష్ లు ఉన్నారు..



## తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని వినతిపత్రం

### - తెలంగాణ ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 28

తెలంగాణ ఉద్యమకారులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తొందర్లో ప్రారంభించబోతున్న విడతలోనే తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారికి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. 2009 నుండి 2014 వరకు జరిగిన చారిత్రక, మహత్తర తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని అనేక కేసులకు గురై జైల్లను కూడా అనుభవించాము. ఉద్యమంలో అనేకసార్లు లాఠీచార్జీలకు గురైనాము. అనేక కేసులలో కోర్టుల చుట్టూ ఒక్కొక్కరం దాదాపు 11 సంవత్సరాలు తిరిగాము. దీనివల్ల ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాము. కానీ గత ప్రభుత్వం మమ్ములను ఆదుకోలేదు కదా కనీసం గుర్తించ కూడా గుర్తించలేదు అని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాక ముందు నుండి కూడా ఉద్యమకారులకు సరైన గుర్తింపును ఇస్తుంది. అట్లాగే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాల అమలులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు కూడా ఇప్పుడు చేపట్టబోతున్న మొదటి విడతలోనే 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే నిధులను కేటాయించి ఆదుకోవాలని ఆయన కోరాడు.



## శ్రీ" శే" బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ :చింతపల్లి మండల పరిధిలోని నెల్వాల పల్లి గ్రామానికి చెందిన శ్రీ" శే" బూరుగు పెద్ద మల్లయ్య గారి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బినేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.